


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక





ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :69 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 11 గురువారం డిసెంబర్2025

రాజ్యాంగాన్నే మార్చాం.. బిజినెస్ రూల్స్ మార్చితే తప్పేంటి అన్న సీఎం

అనవసర ఫైళ్ల సృష్టికి స్వస్తి పలకాలని అధికారులకు సూచన

పాలన సులభతరం చేసేందుకు టెక్నాలజీని వాడుకోవాలని పిలుపు

ప్రతి శాఖలో ఆడిటింగ్ తప్పనిసరి అని స్పష్టం చేసిన సీఎం



## రాజ్యాంగాన్నే సవరించాం..

# బిజినెస్ రూల్స్ మార్చలేమా?:

ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైతే బిజినెస్ రూల్స్‌ను మార్చడంలో తప్పేమీ లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో ఎన్నోసార్లు రాజ్యాంగాన్నే సవరించుకున్నామని, అలాంటిది ప్రజల మేలు కోసం నిబంధనలు మార్చడానికి వెనుకాడాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం అమరావతిలో మంత్రులు, శాఖాధిపతులు, కార్యదర్శులతో నిర్వహించిన సదస్సులో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు .ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదు, అసలు అనవసరమైన ఫైళ్లను సృష్టించే విధానానికే స్వస్తి పలకాలి. పాలనను సులభతరం చేసేందుకు అధికారులు అనవసర నిబంధనలను తొలగించాలి" అని సూచించారు. ప్రతి శాఖలో సమూల మార్పులు తీసుకురావాలని, టెక్నాలజీ, డేటాలేక్ వంటి ఆధునిక విధానాల ద్వారా పాలనను మరింత సమర్థవంతంగా అందించాలని పిలుపునిచ్చారు.ప్రతి శాఖలోనూ తప్పనిసరిగా ఆడిటింగ్ జరగాలని చంద్రబాబు ఆదేశించారు. ఏ అధికారి, ఏ శాఖ పనితీరు ఎలా ఉందనే దానిపై ప్రభుత్వం వద్ద పూర్తి సమాచారం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు. గడిచిన 18 నెలల పాలనపై సమీక్షించుకుని, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుందామని ఆయన అన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, నిర్దిష్టమైన విజన్‌తో అధికారులు పనిచేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## హైదరాబాద్ టీ-హబ్‌లో

# 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం

రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యమన్న సీఎం రేవంత్

స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక

ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సీఎం సూచన

తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు.బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన

2



వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది.

# చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమే

కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స

రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



2



## అధికారులూ.. ఆలోచనా విధానం

# మార్చుకోండి

జనవరి 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లో ఉండాలన్న ముఖ్యమంత్రి

ప్రభుత్వ అధికారులు ప్రతికూల ఆలోచనలను వీడి, సానుకూల దృక్పథంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పని, ఫలితమే కాకుండా ప్రజలతో వ్యవహరించే శైలి కూడా ముఖ్యమని ఆయన హితవు పలికారు. బుధవారం అమరావతిలో శాఖాధిపతులు (హెచ్ఓడీలు), కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం ఏదైనా ఆదేశం జారీ చేసినప్పుడు కొందరు అధికారులు దానిని ఎలా అమలు చేయకూడదు అనే కోణంలో ఆలోచిస్తున్నారని, ఈ పద్ధతి మారాలని చంద్రబాబు అన్నారు. "ప్రభుత్వంలో ఏ స్థాయి అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి.

2

# ఉద్యోగులతో పవన్ కల్యాణ్ మాటామంతీ

నా శాఖలో 10 వేల ప్రమోషన్లు ఇచ్చాం: పవన్ కల్యాణ్



2

గత ప్రభుత్వ హయాంలో బదిలీలు, పదోన్నతులకు రేట్ కార్డ్ పెట్టి వ్యాపారం చేశారని, తమ ప్రభుత్వంలో మాత్రం పారదర్శకంగా అర్హతకే ప్రాధాన్యత ఇచ్చామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో నిర్వహించిన 'మాటామంతీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు

# గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్: హరీశ్ రావు



2

## మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు

# శంకుస్థాపన చేస్తాం



దేశంలో రాబోయే కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలుపుతామని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

2

# రాష్ట్ర ఆదాయం తగ్గి, అప్పులు పెరిగాయి

ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణ

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి టీడీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిపై ప్రభుత్వం విడుదల చేసిన అంచనా లెక్కలు ప్రజలను మోసం చేసేందుకేనని ఆయన ఆరోపించారు.



# మొగల్లూరు ం మరపుగుంట్ల లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..

వెలిగండ్ల, :



వెలిగండ్ల మండలం లోని మొగల్లూరు మరియు మరపగుంట్ల రైతు సేవా కేంద్రాల పరిధిలో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి %ు%.శిల్ప మాట్లాడుతూ, వ్యవసాయశాఖ కమిషనర్ శ్రీ మంజీర్ జిలాన్ సమూన్ ఉత్తర్వుల మేరకు ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో భూ మాత రక్షణ కమిటీ నీ ఏర్పాటు చేసి భూసార పరీక్షల ఆధారంగా రసాయన ఎరువులను పంటలకు అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలనీ అదే విధంగా నేల ఆరోగ్యం దృష్ట్యా సుస్థిర వ్యవసాయాన్ని అవలంబించాలని తెలియచేశారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా శనగ,మరియు మినుము పంటలు పరిశీలించడం జరిగింది. అధిక తేమతో కూడిన వాతావరణం వలన మినుము పంటలో బూడిద తెగులు వ్యాప్తి అధికంగా ఉంటుందని తెలియచేశారు. ఈ తెగులు వలన ముదురు ఆకుల మీద తెల్లని బూడిద పొడి లాగా చిన్న చిన్న మచ్చలు ఏర్పడి ఉధృతి పెరిగే కొద్ది ఆకు మొత్తం కూడా బూడిదతో కప్పబడుతుందని తద్వారా ఆకులు మొత్తం కూడా వాడిపోయి, ఎండిపోవడం వలన కాయల సంఖ్య, గింజ పరిమాణం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు.కావున ఈ తెగులు గమనించిన వెంటనే కార్బండిజం ఒక గ్రాము లేదా హెక్సాకోనజోల్ 2 మీ. లీ లేదా ప్రొపికోనజోల్ 1 మీ. లీ చొప్పున లీటరు నీటికి కలుపుకొని 10 - 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకొని తెగులును నివారించుకోవాలని తెలియచేశారు. పొలంపిలుస్తుంది కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి %ు% శిల్ప, ఎ.ఈ.ఓ %చీ% .పుల్లయ్య , వి ఎ ఎ షేక్ అక్రమ్,వెటర్నరీ అసిస్టెంట్ లు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉప్పు చెరువు ప్రాంత నివాసులకు న్యాయం చేయాలి

### వారి నివాసాల వద్ద ఉన్న రోడ్డు నిర్మాణాలు చేపట్టాలి -సిపిఐ డిమాండ్

కందుకూరు,

కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల రోడ్డునుఆ ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ ప్రాంత ప్రజలకు రోడ్డు నిర్మాణాలు చేపట్టి వారికి కనీస వసతులను ఏర్పాటు చేయాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉప్పు చెరువు ప్రాంత కాలనీవాసులతో కలిసి సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ కి వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పు చెరువు ప్రాంతంలో దాదాపు 20 సంవత్సరాల నుండి నివాసముంటున్న ప్రజలకు రోడ్డు మార్గం లేకుండా కొందరు ఆక్రమణ చేసి వారికి ఇబ్బందులు కలిగిస్తూ అడ్డుకున్న వారిపై ఆక్రమణదారులు దాడి చేసిన సంఘటన జరిగిందని, అది సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. ఇరిగేషన్ కు సంబంధించిన ఉప్పు చెరువు పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని ప్రైవేటు వ్యక్తులు ఎలా వెంచర్లు వేస్తున్నారని, అక్రమంగా వెంచర్లు వేసి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. బహిరంగంగానే స్థలాలు ఆక్రమణలు జరుగుతుంటే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి నిమ్మకు నీరేత్తినట్లు ఉన్నారని ఆయన మండిపడ్డారు. ధనవంతులకు ఒకలా పేదవారికి ఒకలా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు సైతం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అన్ని ఆక్రమణలు ఎందుకు అడ్డుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉప్పుచెరువు ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఆ ప్రాంత స్థానికులతో కలిసి సిపిఐ పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్, చేవూరి దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి కోటేశ్వరరావు ఉప్పు చెరువు ప్రాంత స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆదాయం తగ్గి, అప్పులు పెరిగాయి

ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు.ప్రభుత్వం విడుదల చేసే జీఎస్‌డీపీ అంచనా లెక్కలను వండివార్చవచ్చని, కానీ కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) ఆడిట్ చేసే రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలను మార్చలేరని జగన్ అన్నారు. కాగ్ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగం లెక్కల ప్రకారం రాష్ట్ర ఆదాయంలో వృద్ధి చాలా తక్కువగా ఉందని, అప్పులు అపూర్వ స్థాయిలో పెరిగాయని, మూలధన వ్యయం దారుణంగా పడిపోయిందని జగన్ వివరించారు. ఆర్థిక వ్యవస్థలో వినియోగం, పెట్టుబడులు తక్కువగా ఉన్నాయని, రెవెన్యూ, ద్రవ్య లోటు ఆందోళనకర స్థాయిలో వున్నాయని పేర్కొన్నారు. విచ్చలవిడి అవినీతి కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు.ఈ వాస్తవ పరిస్థితిని దాచిపెట్టి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు మూడు సూటి ప్రశ్నలు సంధించారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిజంగానే అభివృద్ధి చెందుతుంటే, ప్రభుత్వం ఎందుకింత ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది?, 2014-19 మధ్య మీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి బాగుంటే, జాతీయ జీడీపీలో రాష్ట్ర వాటా 2019-24 మధ్య కాలంతో పోలిస్తే ఎందుకు తగ్గింది?, 2014-19 మధ్య మీ పాలనలో ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తే, తలసరి ఆదాయంలో రాష్ట్ర ర్యాంకు కనీసం ఒక్క స్థానం కూడా ఎందుకు మెరుగుపడలేదు? అని జగన్ ప్రశ్నించారు.ప్రజలందరినీ కొంతకాలం మోసం చేయొచ్చు గానీ, ఎల్లకాలం మోసం చేయలేరన్న అబ్రహం లింకన్ మాటలను చంద్రబాబుకు గుర్తు చేస్తున్నానని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తన ఐదేళ్ల పాలనతో పాటు, టీడీపీ ప్రభుత్వ పనితీరుపై వాస్తవాలను బయటపెట్టే స్లైడ్లను కూడా జత చేస్తున్నానని తెలిపారు

### అనాధ,మానసికదివ్యాంగుల వృద్ధాశ్రమంలో మధిర బ్రహ్మరూప్ పుట్టినరోజు వేడుకలు



కందుకూరు,

ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీ రామసాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా కందుకూరు వాస్తవ్యులు మదిర మధు కుమారుడు బ్రహ్మరూప్ పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో ఏర్పేడు పాపానాయుడుపేటలోని లక్ష్మీ నరసింహ అనాధ మానసిక దివ్యాంగుల వృద్ధాశ్రమంలో ఉన్న వారి మధ్య కేక్ కట్ చేసి వారికి రాత్రి భోజనంలి ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు సేవా హృదయ డా. రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనాధ మానసిక దివ్యాంగుల వృద్ధాశ్రమంలో ఉన్న వారికి మంచి భోజనం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య ఫలితాలనిస్తుంది అని అన్నారు.

# అధికారులూ.. ఆలోచనా విధానం మార్చుకోండి:

ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి" అని ఆయన సూచించారు.ముఖ్యంగా దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో తెచ్చిన మార్పులు, దేవాదాయ శాఖ పరిధిలోని ప్రతి ఆలయంలోనూ కనిపించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేసేందుకు, జనవరి 15వ తేదీ నాటికి అన్ని శాఖల సేవలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని డెడ్‌లైన్ విధించారు.రాబోయే మూడు నెలల్లో అన్ని విభాగాలు ప్రజల్లో 80 శాతానికి పైగా సంతృప్తి స్థాయిని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. "ప్రజలు సంతృప్తిగా లేకపోతే మనం బంగారం ఇచ్చినా ప్రయోజనం ఉండదు. మంత్రులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే మూడు నెలల్లోనే విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం

అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు.ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత దృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.

# ఉద్యోగులతో పవన్ కల్యాణ్ మాటామంతీ

ఈ సందర్భంగా తన శాఖలో పెండింగ్‌లో ఉన్న 10 వేల పదోన్నతులను పూర్తి చేశామని ఆయన వెల్లడించారు.పల్లెలే దేశానికి వెన్నెముక అనే నమ్మకంతోనే పంచాయతీరాజ్ శాఖను తాను తీసుకున్నానని పవన్ తెలిపారు. తన తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగేనని, ప్రమోషన్ కోసం ఒక కుటుంబం ఎలా ఎదురుచూస్తుందో తనకు తెలుసని గుర్తుచేసుకున్నారు. అందుకే బాధ్యతలు చేపట్టగానే పదోన్నతులపై దృష్టి సారించానన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సు చేసినా అర్హత, అనుభవం, పనితీరు ఆధారంగానే ప్రమోషన్లు ఇచ్చామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొందరు ఉద్యోగులు తమ సమస్యలను పవన్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు, బిల్లులు ఆలస్యమవుతున్నాయని వాపోయారు. దీనిపై తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్, నిర్లక్ష్యంగా వ్యవహరించే సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల జీతాలు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారిపై ఎవరు దాడులు చేసినా కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తామన్నారు. పవిత్రమైన లడ్డూ ప్రసాదం, పరకామణి వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడిన వారిని చట్టంతో పాటు దేవుడు కూడా శిక్షిస్తాడని వ్యాఖ్యానించారు.

# చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమే

రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజయనగరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పుడూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యాఖ్యానించారు.గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని బొత్స ఆరోపించారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నుంచి అనుమతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంపై ఉన్న రూ. 2.60 లక్షల కోట్ల అప్పుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.గుర్ల మండలంలో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విషయంలో రైతుల అభిప్రాయానికే తమ ప్రాధాన్యత అని బొత్స స్పష్టం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యతిరేకిస్తే, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

# గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయిందని, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్‌లో ఎలాంటి విజన్ గానీ, దాన్ని చేరుకునే మిషన్ గానీ లేవని, అది 'విజన్‌లెస్' డాక్యుమెంట్ అని ఎద్దేవా చేశారు."క్యూర్, ప్యూర్, రేర్ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్" అంటూ హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) వెనుక చీకటి ఒప్పందాలు జరిగాయని ఆయన ఆరోపించారు. అంకెల గారడీ తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏవీ జరగడం లేదని విమర్శించారు.గడిచిన రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు, సమ్మిట్‌ల ద్వారా రాష్ట్రానికి ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? వాటిలో ఎన్ని కంపెనీలు క్షేత్రస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాయి? ఎంతమంది యువతకు ఉద్యోగాలు లభించాయి? అనే వివరాలతో దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఇదే గ్లోబల్ సమ్మిట్ వేదికగా బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రశంసించారని హరీశ్ రావు గుర్తుచేశారు. వారి ప్రశంసలే ప్రస్తుత ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని ఆయన వ్యాఖ్యానించారు.

# మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తాం

అమెరికా పర్యటనలో ఉన్న ఆయన శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన "బే ఏరియా కౌన్సిల్" సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగించారు.మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలోనే యువ రాష్ట్రాలలో ఏపీ ఒకటి. ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. భవిష్యత్ లో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సీబీజీ, ఓట్స్, ఆక్వా, ఏఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించాం. ఆయా రంగాలను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను ఏర్పాటుచేస్తాం. కియా గ్లోబల్ ఉత్పత్తిలో 9 శాతం ఏపీ నుంచే వస్తోంది. దేశంలో తయారయ్యే ఏసీల్లో 50 శాతం ఏపీ నుంచే తయారవుతున్నాయి. వచ్చే 24 నెలల్లో దీనిని 70శాతానికి తీసుకెళ్తాం. పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీపునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీ నిలుస్తుంది. ఆయా రంగాల్లో ఏపీ నెం.1 లేదా 2వ స్థానంలో ఉండేలా కృషిచేస్తున్నాం. ఏపీలోనే ఎందుకు పెట్టుబడులు పెట్టాలనే వారికి మూడు కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థ నాయకత్వం ఉంది. సీఎం చంద్రబాబు అనుభవం కలిగిన నాయకుడు. ఆయనకు సుస్థిర ట్రాక్ రికార్డ్ ఉంది. ఏపీలో ఎన్నికైన ఎమ్మెల్యేల్లో 50 శాతం మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది మొదటిసారి మంత్రులు. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఇతర రాష్ట్రాలు ఇవ్వలేని వేగాన్ని నిరంతరంగా మేం అందిస్తాం. ఒక్కసారి మాతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. ప్రతి ఎంవోయూను ట్రాక్ చేస్తాం. నిశితంగా పర్యవేక్షిస్తాం. ఒక నిర్థిష్ట స్థాయి కంటే ఎక్కువ పెట్టుబడి ఉంటే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఫాలో అఫ్ చేస్తాం. దాదాపు 30 వాట్సాప్ గ్రూప్ ల్లో నేను ఉన్నాను. మార్చిలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపనఆదిత్య మిట్టల్ తో నా మొదటి జూమ్ కాల్ నుంచి 16 నెలల్లోనే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ గ్రౌండ్ బ్రేక్ అవుతోంది. పర్యావరణ అనుమతులు, హియరింగ్స్, భూమి కేటాయింపు, ఆర్ అండ్ ఆర్ అన్నీ పూర్తయ్యాయి. గూగుల్ తో మా సంభాషణ 13 నెలల్లోనే ముగిసింది. వచ్చే ఏడాది మార్చిలో గూగుల్ కు శంకుస్థాపన చేయబోతున్నాం. ఈ నెల 12 వ తేదీన కాగ్నిజెంట్ కు భూమిపూజ చేస్తున్నాం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలుపుతాంఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే. ఇవాళ గూగుల్ లీడర్ షిప్ తో రెండు గంటల పాటు చర్చించాం. ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడు ఉండాలనేది సీఎం చంద్రబాబు విజన్. విద్య, ఆరోగ్యం.. ఏ రంగమైనా ప్రతి కుటుంబం ఏఐ ఆధారిత యూజ్ కేస్ సృష్టించాలి. ఏపీలో కాన్వర్సేషనల్ ఏఐ ద్వారా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నాం. ఏసీ రిపేర్ టెక్నీషియన్ నుంచి ఏఐ ఇంజనీర్ వరకు స్కిల్ అసెస్ చేస్తాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేశ్ చెప్పారు.ఈ సమావేశంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఏఐ డేటా, ఇన్నోవేషన్ హెడ్ ఆంద్రీ డూయెట్, ఫ్యూజన్ ఫండ్ ఇన్వెస్ట్ మెంట్ పార్టనర్ డేవిడ్ గెర్ స్టర్, బెంజిమిన్ లార్సన్(ఇనీషియేటివ్ లీడ్, ఏఐ సిస్టమ్స్ అండ్ సేఫ్టీ, సెంటర్ ఫర్ ఏఐ ఎక్స్ లెన్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం), పీటర్ లీరో-మునోజ్(ఎస్ వీపీ ఫర్ టెక్ ఇన్నోవేషన్ అండ్ పాలసీ, బే ఏరియా కౌన్సిల్), లూకే కోవాల్స్కి(ఎస్ వీపీ కార్పోరేట్ ఆర్కిటెక్చర్, ఒరాకిల్), మాక్స్ లోబో(సీఈవో, ఆస్క్ మీడియా), విశాల్ మిశ్రా(జనరల్ పార్టనర్, క్లియన్ స్టోన్ వెంచర్స్), సీన్ రాండాల్ఫ్(సీనియర్ డైరెక్టర్, బే ఏరియా కౌన్సిల్ ఎకనమిక్ ఇన్ స్టిట్యూట్), వివేక్ వాద్వా(సీఈవో, వియోనిక్స్ బయోసైన్సెస్), సోంగీ యూన్(మేనేజింగ్ పార్ట్ నర్, ప్రిన్సిపల్ వెంచర్ పార్టనర్స్) తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత
11 గురువారం డిసెంబర్2025

**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు దహించు అగ్ని ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ సంయుక్తంగా ఉచిత లీగల్ - ఎయిడ్ సెల్ ప్రారంభించమని ఇంటర్నేషనల్ అంబాసిడర్ డా. కుందవరం రాజా నందన్ సంతోషం వ్యక్తం చేశారు. పేదలకు మరియు పీడితూలకు న్యాయ సంబంధిత అవగాహన మార్గదర్శకత్వం మరియు సహాయాన్ని అందించాలని లక్ష్యంతో ఏ ఉచిత లీగల్ ఎయిడ్ సెల్ ప్రారంభించామన్నారు.**

అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జెనీవా మరియు దహించు అగ్ని ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ సంయుక్తంగా ఉచిత లీగల్ – ఎయిడ్ సెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అంబాసిడర్ మరియు ఇండియన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ నందన్ విజ్ఞాన్ మీడియాతో మాట్లాడుతూ తన 35 సంవత్సరాల పరిచర్యలో హృదయ వేదంతో నిండినవారు దోపిడీ వారు న్యాయానికి నోచుకోని అనేక మంది అభాగ్యలను తన జీవితంలో చూశానున్నారు. ఈ అనుభవాలు నా హృదయం తీవ్రంగా కదిలించాయన్నరూ. సమాజ శ్రేయస్సు కొరకు పేదలకు మరియు పీడితులకు న్యాయ సంబంధిత అవగాహన మార్గదర్శకత్వం మరియు సహాయాన్ని అందించాలని లక్ష్యంతో ఈ ఉచిత లీగల్ ఎయిడ్ సేల్ ప్రారంభించమన్నారు. న్యాయ సహాయం కోసం తమను సంప్రదించాల్సిన అధికారిక ఫోన్ నెంబర్ 8519969199 కు కాల్ చేయవచ్చునని తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరక కు తోడ్పడదలచిన డైనమిక్ లాయర్లందరిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని దహించు అగ్ని అంతర్జాతీయ సమస్త నిరుపేద సేవకులకు అనాధలకు మరియు వృద్ధులకు లక్షల విలువైన బట్టలను బహుకరిస్తున్నామన్నారు. తమ జ్ఞానం మరియు సేవల ద్వారా సమాజం అభ్యున్నతికి



తోడ్పడదని డైనమిక్ లాయర్లందరిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సునీల్ బెజ్జం సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ సంబరాలలో భాగంగా సహజనటి జయసుధ వాక్యోపదేశం

అక్షర విజేత పెందుర్తి:: క్రిస్మస్ సందర్భంగా ఈ నెల 12న శుక్రవారం పెందుర్తి విక్టరీ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్స్ లో క్రిస్టమస్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నట్లు పెందుర్తి, బీసీ కాలనీ క్రిస్టియన్ ఫెయిత్ చర్చ్ నిర్వాహకులు సిహెచ్ డేనియల్ సిహెచ్ మేరీ రత్నం విక్టరీ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు ప్రముఖ నటి జయసుధ, ప్రముఖ మాజీ సినీ డాన్సర్ అనిల్ రాజ్, ముఖ్య అతిథులుగా అలాగే ఈ క్రిస్మస్ వేడుకలలో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి మార్కెటింగ్ చైర్మన్ అవగడ్డ జ్యోతి అప్పలనాయుడు పాల్గొంటారని, సిహెచ్ మేరి రత్నం జన్మదినం పురస్కరించుకొని క్రిస్టమస్ సెలబ్రేషన్స్



జరుపుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు,ఈ సందర్భంగా ప్రముఖ నటి జయసుధ వాక్యోపదేశం చేయనున్నట్టు తెలిపారు,క్రిస్టమస్ పాటలు, క్రిస్టమస్ నాటకాల తో బాల యేసు జన్మదినాన్ని తలచుకుంటూ అంగరంగ వైభవంగా కార్యక్రమం జరుపబడుతుందన్నారు,ఈ వేడుకల్లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సచివాలయం పై రెవెన్యూ కన్ను?



అక్షర విజేత, గంపలగూడెం

గంపలగూడెం పంచాయతీరాజ్ వ్యవస్థని పటిష్టం చేసేందుకు గత ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రధానంగా, సచివాలయ భవనాల నిర్మాణం.మండల కేంద్రమైన గంపలగూడెం లో ప్రజల సౌకర్యార్థం రెండు సచివాలయాల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నాయి. పూర్వ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్మితమైన సచివాలయం నందు గ్రామానికి చెందిన పూర్తి సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించడం, పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటైన సచివాలయాన్ని అప్పటి అధికారులు భవనాన్ని పంచాయతీరాజ్ ఆస్తిగా స్వీకరించారు. గాని కొంత సిబ్బంది కొరతతో కార్యకలాపాల నిర్వహణ జరగలేదు.

దీనితో ఆ భవనాన్ని మరో కీలక శాఖ వాడుకునేందుకు కన్నేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న రెవెన్యూ శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరిందన్న నెపంతో సచివాలయ వ్యవస్థకు చెందిన నూతన కార్యాలయాన్ని రెవెన్యూ కార్యాలయంగా వాడుకునేందుకు రంగ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ పరమైన అవసరాలు వస్తే శాఖల మధ్య సమన్వయంతో భవనాల తాత్కాలిక పనులకు వాడుకునే అవకాశాలు ఉండొచ్చు. కానీ, సంబంధిత శాఖ అధికారులకు గానీ, ప్రజా ప్రతినిధులకు గానీ తెలియకుండానే నేరుగా సచివాలయం -2 భవన పై ఏర్పాటైన బోర్డును తొలగించేందుకు రంగం సిద్ధమైంది. రెవెన్యూ కార్యాలయం నుండి ఆర్డీవోకి, ఆర్డిఓ నుండి కలెక్టర్ కు కార్యాలయ మార్పుకు ప్రతిపాదనలు పంపడం, అనుకూలంగా ఉత్తర్వులు రావడం ఇదంతా చకచకా జరిగిపోయింది.

దీనితో అటు పంచాయతీకి, ఇటు మండల పరిషత్ కు స్థానిక తహసీల్దార్ నోటీసులు పంపినట్లు సమాచారం. పంచాయతీరాజ్ శాఖ కు చెందిన ఈ భవనాన్ని రెవెన్యూ శాఖకు ఇవ్వడమా లేదా అన్నది తేల్చుకోకముందే రెవెన్యూ కార్యాలయంగా మార్చాలనుకోవడం దురదృష్టకరమని పలువురు ఆరోపిస్తున్నారు.రెండు సచివాలయాలను వాడండి: డి ఎల్ డి వో గంపలగూడెం ప్రధాన రహదారి పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న నూతన సచివాలయాన్ని ఎందుకు వాడడం లేదని డివిల్డిఓ ప్రశ్నించినట్లు సమాచారం. ఇటీవల గంపలగూడెం వచ్చిన నేపథ్యంలో ఆ సిబ్బందిని ఆరా తీశారు.

ఏది ఏమైనా ఇకనైనా సదరు నూతన కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించినట్లు తెలిసింది.

ఈ విషయమై పంచాయతీ అధికారులు సచివాలయానికి మార్పు చేసే నేపథ్యంలో ఈ విషయాలు చోటు చేసుకున్నట్లు సమాచారం.

ఇప్పటికైనా పంచాయతీ రాజ్ కార్యాలయాన్ని రెవెన్యూ కార్యాలయంగా మార్చడం సరైనది కాదని ప్రజలు పేర్కొన్నారు.

ఈ విషయమై అధికారుల సైతం నోరు మెదపకపోవడం విశేషం.

# డీ ఆర్ డీ ఏ ఉన్నత పథకా ద్వార మహిళలకు స్వయం ఉపాధి పనులు

**ఎగ్ కోర్ట్ వ్యాపారాన్ని రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

అక్షర విజేత జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో ‘ డీఆర్‌డీఏ ‘ ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఎగ్ కోర్టు వ్యాపార సముదాయాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , మహిళల ఆర్థిక



స్థిరత్వం, స్వయం ఉపాధి అభివృద్ధి, కుటుంబోత్థానానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ మహిళలు వ్యాపార రంగంలో ముందుకు సాగేందుకు ఉన్నతి పథకం కీలక పాత్ర పోషిస్తోందని, కామయ్యపాలెం గ్రామానికి చెందిన ఆముదాలపల్లి నాగ తులసి, కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఈ కోర్టు ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.గ్రామీణ స్థాయిలో స్వయం సహాయక సమూహాలు, మహిళా శక్తీకరణ, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం ఇలాంటి పథకాలు మరింత బలంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, గ్రామ ప్రెసిడెంట్ బండారు అనిల్, బండారు ధనయ్య, కూటమి నాయకులు గుడపాటి అరుణ్ కుమార్, మడకం మల్లేష్, గూడెల్లి లక్ష్మణ్, పానుగంటి శ్రీను, బండారు మధు, పేరం శ్రీను, పేరుబోయిన నాగరాజు, సిరిబత్తుల స్వామి, ఏలూరి ఏసేపు, డీఆర్డీఏ %ూాపీ% బళ్ళారి శ్రీనివాస్ మరియు సిబ్బంది మిగిలిన శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల పత్రాలను జిల్లా కార్యాలయానికి పంపిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.

అక్షర విజేత అరకులోయ.

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం,అరకు వ్యాలీ మండల కేంద్ర పరిధిలో గల ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణలో భాగంగా అరకు నియోజకవర్గంలో సేకరించినటువంటి 53 వేల పైచిలుకు సంతకాల పత్రాలను అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్,జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర,అరకు నియోజకవర్గ పరిశీలకులు ఏటివాక సత్యారావు,మాజీ పాడేరు ఎమ్మెల్యే, కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి,కలిసి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం బుధవారం మీడియా ముందు ప్రదర్శించిని,

ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూవైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులతో కలిసి స్వచ్ఛందంగా ప్రజల వద్ద నుండి సేకరించినటువంటి పత్రాలను టాటా ఏసీ ఆటోలో పెట్టి పార్టీ జిల్లా కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు

17వ తారీఖున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారు గవర్నర్ గారిని కలిసి కోటి సంతకాలు ప్రతులను అందిస్తారని అన్నారు.

అరకు నియోజకవర్గంలో దాదాపుగా 53 వేల పైచిలుకు ప్రజలు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టంగా తెలుపారని అన్నారు.

పేదలకు వైద్య విద్యను అందించేందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు 17 కాలేజీలను నిర్మించడానికి తలపెడితే”ఈ కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్యను దూరం చేస్తుందని తప్పు పట్టారు.

ఈనెల 15వ తారీఖున పాడేరు జిల్లా కేంద్రంలో ర్యాలీలో అరకు నియోజకవర్గ శ్రేణులు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది అన్నారు

ఈ కార్యక్రమంలో

వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం



చాణక్య అరకు వ్యాలీ మండలం జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి,ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు,

అనంతగిరి మండలం ఎంపీపీ శెట్టి నీలవేణి,

వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి,

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్,

బివైసీపీ అనంతగిరి,అరకు వ్యాలీ,డుంబ్రి గూడ,హుకుంపేట

బినాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి.

**- యూ. టి. ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు కా. ఎన్. వెంకటేశ్వర్లు**

అక్షర విజేత కొత్తపేట

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం కొత్తపేట మండలంలో

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్ ) నుండి ఇన్సర్విస్ ఉపాధ్యాయులను మినహాయించాలని, సుప్రీం కోర్టు లో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని



కోరుతూ కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు కొత్తపేట డివిజన్ స్థాయిలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో మెమోరాండం అందచేయుట జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బోధనేతార కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయం వృథా అవుతోందని, ఆన్లైన్ పనులు ఇప్పటికే బహిష్కరించుట జరిగిందని. ప్రభుత్వం వెంటనే స్పందించి స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని. లేకపోతే 18 వ తేదీ కలెక్టరేట్ ల ఎదుట భారీ నిరసన ప్రదర్శన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతి బసు, జిల్లాసహాధ్యక్షులు జి. వి. రమణ, కార్యదర్శులు వై. మురళి, పి. మురుగేశ్వరరావు, వై. బాలాజి,వి. రత్నం, కె. శ్రీనివాస్రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు టి. విజయ కృష్ణ, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. శివకుమార్, జి. రామ్కుమార్,ఎన్. వి. వి. ప్రసాద్, డి. రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

# అనంతమ్మపార్ధీవ దేహానికి నివాళులర్పించి, శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్



వేలూరు అక్షర విజేత కమ్యూనిస్టు పార్టీ నాయకులు , చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ జంపని వెంకటేశ్వర్లు భార్య (శ్రీనివాసరావు తల్లి) అనంతమ్మ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్ధీవ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి సతీమణి లలితమ్మ.ఈ కార్యక్రమంలో వారివెంట నార్నె హనుమంతరావు,నాయుడు శివకుమార్, పేలూరి రామారావు, పెదవల్లి వాసు,కందిమళ్ళ కోటేశ్వరరావు,పఠాన్ అక్బర్,దేవరకొండ గోపి,కందిమళ్ళ సహదేవరావు, కందిమళ్ళ సుబ్బారావు, కరణం కోటేశ్వరరావు, సొంఠినేని శేఖర్, కంతేటి హనుమంతరావు, పావులూరి వెంకటేశ్వర్లు, ఏలికా భీమయ్య, కంతేటి శేషయ్య, ఒంగోలు రామారావు,కొండ్రగుంట రామ్మూర్తి తదితరులు ఉన్నారు

# విభిన్న ప్రతిభావంతులకు గ్రౌండ్ ఫ్లోర్ లోనే టిడ్కో ఇళ్లు అందిస్తాం.-కలెక్టర్ కృతిక శుక్లా

పల్నాడు జిల్లా అక్షర విజేత

పల్నాడు జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు టిడ్కో ఇళ్లను గ్రౌండ్ ఫ్లోర్ లోనే మంజూరయ్యేలా చూస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. వాటితో పాటూ ఎవరికీ మంజూరు చేయని టిడ్కో ఇళ్లలో విభిన్న ప్రతిభావంతులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నేపథ్యంలో స్థానిక కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతుల కోసం నిర్వహించిన క్రీడా పోటీలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు జాతీయ స్థాయి మరియు పారాలింపిక్స్ వంటి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చిన ఏడు వరాలు సరిగా అమలయ్యేలా చూస్తామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, నైపుణ్య శిక్షణ, విద్య%ఉ%వ్యాపార రుణాలు అందిస్తామన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక విభిన్న ప్రతిభావంతుల అవసరాల దృష్ట్యా వారికోసం ప్రత్యేకంగా వసతులు, సమయం కేటాయించి వారి సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి నెలా నాలుగో శనివారం కలెక్టరేట్ లో విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో రెండేళ్ల పాటూ దివ్యాంగుల సంక్షేమ శాఖకు డైరెక్టర్ గా పని చేయడం వల్ల దివ్యాంగుల సంక్షేమం తనకు ప్రాధాన్యత అంశంగా మారిందన్నారు. తాను డైరెక్టర్ గా ఉన్న రోజుల్లోనే ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల హక్కుల నిబంధనలు,2023 రూపొందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్ పర్సన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు



# పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తరణకు అడ్డంకులు తొలిగేనా ?

-పేట పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణను చాలెంజ్ గా తీసుకున్న హెూంమంత్రి వంగలపూడి అనిత

-రూ 4.87 కోట్లతో మెయిన్ రోడ్ విస్తరణకు సమాయత్తమవుతున్న విఎంఆర్డిఏ

-శ్రీపాండురంగ స్వామివారి గుడి నుంచి వై జంక్షన్ వరకు 2 కి మీ పొడవునా ఇరువైపులా ఆక్రమణలు

-రోడ్డు ఇరువైపులా దురాక్రమలను తొలగించేందుకు హెూం మంత్రి ఆదేశం

చర్యలకు సమాయత్తమవుతున్న సంబంధిత విభాగాల అధికార యంత్రాంగం-పట్టణ ప్రధాన రహదారి విస్తరణకు వీఎంఆర్డిఏ ప్రతిపాదనలు



(జివి రమణ -ఫ్రీలాన్స్ జర్నలిస్ట్) పాయకరావుపేట : అనకాపల్లి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట పట్టణవాసులు
ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పేట మెయిన్ రోడ్డు విస్తరణకు ఇప్పటికైనా అడ్డంకులు తొలిగేనా? అన్న మీమాంసలో పేట (రూర్బన్ పంచాయతీ) పట్టణవాసులు సతమతమవుతున్నా
రు.పట్టణ నడిబొడ్డు,
దానికి తోడు ఇరుకైన రహదారిలో అనునిత్యం రాకపోకలు సాగించడానికి పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.గతంలో 2017లో పట్టణ వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత హెూం మంత్రి వంగలపూడి అనిత పట్టణం లోని మెయిన్ రోడ్డు ను ఎలాగైనా విస్తరించి తీరాలని శత విధాల కృషి చేశారు. అయితే అప్పట్లో ఈ రహదారి ఇరువైపులా సుమారు 80 మంది ఆక్రమిత బడ్డీ కొట్టులు,టీ దుకాణాలు తదితర చిల్లర ఫుట్ పాత్ వెండర్లు రోడ్ విస్తరణ సమయంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో అప్పట్లో ఈ రహదారి విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.
అనకాపల్లి,కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి నిత్యం రాకపోకలు సాధించే పలు వాహనాల రద్దీతోపాటు
విపరీతంగా పెరుగుతున్న పట్టణ జనాభాకు దీటుగా మెయిన్ రోడ్డు ఇరువైపులా దురాక్రమణలు తొలగించి రహదారి విస్తరణ పనులు చేపట్టాలన్న పట్టణ వాసుల డిమాండ్ ను
నియోజకవర్గ వాసి రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ఛాలెంజ్ గా తీసుకుని
విస్తరణ పనులకు వడి వడిగా అడుగులు వేస్తున్నారు.దీనికి సంబంధించి ఇప్పటికే ఆమె రెండు సమావేశాల్లో పేట పట్టణ విస్తరణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.మెయిన్ రోడ్డు ఇరువైపులా ఆక్రమణలో ఉన్న బడ్డీలు సహా చిల్లర ఫుట్ పాత్ వెండర్ల దుకాణాలను ఖాళీ చేయించాలని
సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.దీనిపై ఇప్పటికే రెవెన్యూ, పంచాయతీరాజ్, రహదారులు మరియు భవనాల శాఖ (ఆర్అండ్ బి), పోలీస్, విఎంఆర్డిఏ తదితర ప్రభుత్వ విభాగాల అధికారులు రంగంలోకి దిగి ఫుట్ పాత్ వెండర్లను ఖాళీ చేయించే విషయమై సంబంధిత ఆక్రమించుదారులతో సమాలోచనలు చేస్తున్నారు.
ఇప్పటికే స్థానిక పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ విభాగాల అధికారులు
ఆక్రమణల తొలగింపు చర్యలతో పాటు
మెయిన్ రోడ్డు విస్తరణకు సంబంధించి ఇప్పటికే కసురత్తు ప్రారంభించారు. పట్టణంలోని
శ్రీపాండురంగ స్వామివారి గుడి నుంచి వై జంక్షన్ వరకు 2 కి మీ పొడవునా ఇరువైపులా ఆక్రమణలతో ఉన్న మెయిన్ రోడ్డులో పెరిగిన ట్రాఫిక్ రద్దీతో
పట్టణ వాసుల రాకపోకులకు తీవ్ర అంతరాయం వాటిల్లుతున్న విషయం తెలిసిందే.అందులోనూ మెయిన్ రోడ్డు ఇరువైపులా బడ్డీ కొట్టులతో పాటు లక్కీ షాపింగ్ మాల్ తదితర పెద్దపెద్ద వాణిజ్య దుకాణాలతో పట్టణవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణవాసులు అనునిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న హెూం మంత్రి, వంగలపూడి అనిత పట్టణ రహదారిని ఈసారి ఎలాగైనా విస్తరణ పనులు చేపట్టాలన్న కృత నిశ్చయంతో ఉన్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి.
1983 సంవత్సరం వరకు జాతీయ రహదారిగా అన్ని రకాల వాహనాల రాకపోకలు సాగించే ప్రస్తుత పట్టణ మెయిన్ రోడ్డు ఆ తర్వాత కొత్త జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా తుని, పాయకరావుపేట పట్టణాలకు బైపాస్ రోడ్డు ఏర్పడడంతో ఆ తర్వాత 1987-88 సంవత్సరంలో ఎన్ హెచ్ఏఐ సంస్థ దీన్ని రహదారులు భవనాల శాఖకు అప్పగించింది. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధీనంలో పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామి వారి గుడి వద్ద నుంచి
వై జంక్షన్ వవరకు
11 సర్వే నెంబర్లలో 14.56 ఎకరాల విస్తీర్ణంలో 2.1



కి.మీ (2100 మీటర్లు) పొడవు,70 అడుగుల వెడల్పుతో మెయిన్ రోడ్ కు అప్పట్లో ప్రభుత్వం రైతుల నుంచి భూ సేకరణ చేపట్టిన విషయం తెలిసిందే.
అప్పట్లో జాతీయ రహదారి కోసం 1983 కి పూర్వం సర్వే నెంబర్ 102లో 1.47 ఎకరాలు,
103 లో 1.07,
104 లో 0.79 ఎకరాలు,105లో 0.96,107 లో 1.54,114 లో 1.60 ఎకరాలు,
136 లో 1.42 ఎకరాలు,135 లో 1.43 ఎకరాలు
134 లో 1.21 ఎకరాలు,
129 లో 1.32 ఎకరాలు,
128 లో 1.75 ఎకరాల విస్తీర్ణంలో భూమిని ప్రభుత్వం జాతీయ రహదారికి కేటాయించినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి.ఇందులో 90 నుంచి 120 వరకు లింకుల నిడివితో సుమారు 70 అడుగుల వెడల్పు గల విస్తీర్ణాన్ని జాతీయ రహదారికి కేటాయించారు. దరిమిలా దీన్ని ఎన్ హెచ్ఏఐ సంస్థ రహదారులు భవనాల శాఖకు అప్పగించగా,
క్రమీణా ఈ రహదారి మూడింట ఒక వంతు పైబడి స్థలాలను స్వార్థపరులు ఆక్రమించుకుని యదేచ్ఛగా తమ వ్యాపార కార్యకలాపాలు సాగించుకుంటున్నారు.
కళ్ళేదుటే ఇంత జరుగుతున్నా దీనిపై పూర్తిస్థాయి అధికారం కలిగి ఉన్న రెవెన్యూ, పంచాయతీరాజ్ విభాగాల అధికార గణం
కనీసం పట్టించుకోలేదు సరి కదా అటువైపు కన్నెత్తి కూడా చూడని వైనాన్ని పట్టణవాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. పట్టణవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ రద్దీ సమస్యతో పాటు
ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకున్న ఫైర్ బ్రాండ్ అనిత ఈసారి ఎలాగైనా హెూం మంత్రి హెూదాలో అసెంబ్లీ ముఖద్వారం పేట పట్టణానికి ఏదో ఒకటి చేయాలన్న తలంపుతో
చిరస్థాయిగా గుర్తింపు ఉండేందుకు వీలుగా



పట్టణ రహదారిని విస్తరించి పట్టణ వాసులకు కానుకగా ఇవ్వాలన్న గట్టి పట్టుదలతో ఉన్నట్టు తెలుస్తోంది.ప్రస్తుత హెూం మంత్రి అనిత ఎమ్మెల్యేగా ఉన్న
2017 లో పట్టణ అభివృద్ధిలో భాగంగా
పట్టణ మెయిన్ రోడ్డు ను విశాఖ పట్టణ అభివృద్ధి సంస్థకు (వుడా) అప్పగించిన విషయం తెలిసిందే. అనిత ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో
అప్పట్లో ఇక్కడి మెయిన్ రోడ్డు విస్తరణకు ఉడా నుంచి సుమారు 2.80 కోట్ల రూపాయల మేర నిధులు మంజూరు చేయించినప్పటికీ, అప్పటికే ఆక్రమణలో ఉన్న ఫుట్ పాత్ వెండర్లు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయపరమైన సమస్యలు తలెత్తడంతో ఈ రహదారి విస్తరణ పనులు అప్పట్లో అర్ధాంతరంగా నిలిచిపోయాయి.ఆ తర్వాత పట్టణవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే గొల్ల బాబురావు అప్పట్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో వైసీపీకి ఓట్లు పోతాయన్న బీతితో ఉడా అధికారులతో మాట్లాడి 1.20 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు.ఆ నిధులతో పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణను పక్కనపెట్టి ఉన్న రోడ్డుపైనే 7 అంగుళాల దలసరి (ఎత్తు) మరో రోడ్డును వేయించి చేతులు దులుపుకున్నారు.కోట్ల రూపాయలు వ్యయం చేసి పట్టణ రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టినప్పటికీ ప్రజాధనం వృధా అయ్యిందే తప్ప రోడ్డుమీద రోడ్డు వేయడం వలన నిత్యం రాకపోకలు సాగించే బాటచారులకు ఒరిగిందేమీ లేదని
పట్టణవాసులు పెదవి విరుస్తున్నారు.ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకున్న హెూం మంత్రి అనిత సెంటర్ లైటింగ్ తో పాటు మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించి విస్తరణ పనులు చేపట్టాలన్న గట్టిపట్టులతో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.
ఇందులో భాగంగానే ఆమె తాజాగా విశాఖ మెట్రోపాలిటన్ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (విఎమ్ఆర్డిఏ) చైర్మన్ సహా ఆ విభాగం అధికారులతో మాట్లాడి
మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు అవసరం మేరకు నిధులు కేటాయించాలని కోరిన మీదట విఎంఆర్డిఏ రూ.4.87 కోట్లతో మెయిన్ రోడ్ విస్తరణకు ప్రతిపాదనలు రూపొందించినట్లు
అధికార వర్గాల భోగట్టా.
ఇప్పటికే పట్టణ రహదారి విస్తరణ పనులను ఛాలెంజ్ గా తీసుకున్న హెూమ్ మంత్రి అనిత చొరవతో మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు విఎంఆర్డిఏ అధికార యంత్రాంగం సమాయత్తమవుతున్నట్లు టిడిపి వర్గాలు తెలిపాయి.సాధ్యమైనం
త త్వరగా పట్టణ రహదారి విస్తరణ పనులు చేపట్టి పట్టణ వాసులకు గిఫ్టుగా ఇవ్వాలన్న దృఢ నిశ్చయంతో హెూం మంత్రి అనిత ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మెయిన్ రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడా అని
ఎదురుచూస్తున్న పట్టణ వాసుల కల ఎప్పటికి నెరవేరునున్నదో వేచి చూడాల్సిందే !



# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"



చిలకలూరిపేట అక్షర విజేత
శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి 9 వ వార్డులో క్లస్టర్, యూనిట్, అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కన్వీనర్ లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. పెద్ద సమస్యలు, అభివృద్ధి పనులు నోట్ చేసుకొని గౌరవ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.మునిసిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా పుల్లారావు ఎవరిని ఎంపిక చేసినా ఈ సారీ విజయధంకా మ్రోగించేలా ఇప్పటినుంచే కార్యక్రమాలు చేయాలనీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా, వార్డు అధ్యక్ష కార్యదర్శులు వెంటేష్, దాసు, బూత్ కన్వీనర్ లు సీతారామిరెడ్డి, వడాలసాంబశివరావు, ఫ్రాన్సిస్, వార్డు ఇంచార్జి రాయి పద్మ,కో క్లస్టర్ మండవ వెంకట్రావు, కో యూనిట్ ఒంటిపులి వెంకట్,శిఖ నాగరాజు, చిన్ని,కనమర్లపూడి రమేష్, గట్టుపల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ కోటి సంతకాల ఉద్యమానికి భారీ స్పందన.



చిలకలూరిపేట అక్షర విజేత
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా విపరీతమైన ప్రజా స్పందనలభించిందని మాజీ మంత్రి విడదల రజిని తెలిపారు.బుధవారం చిలకలూరిపేటలోని వైఎస్ఆర్సీపీ క్యాంపుకార్యాలయం వద్ద 63,511 సంతకాల ప్రతులను జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా బయటపడిందని అన్నారు.ఈ నెల 15న తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి, 17న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలిసివిజయవాడలో రాష్ట్ర గవర్నర్‌కు కోటి సంతకాల వినతులను సమర్పించనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి - సిపిఐ డిమాండ్.



బుట్టాయగూడెం . అక్షర విజేత.
రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని , ఎరువులు సబ్సిడీకి ఇవ్వాలని , రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుట్టాయిగూడెం ఎమ్మార్వో కార్యాలయం వద్ద తాసిల్దార్ చలపతిరావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి కార్యదర్శి చోడెం దుర్గ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని , రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే రైతులు వ్యవసాయాలు చేయడానికి ఇష్టపడటం లేదని, రైతే రాజన్న ఈ ప్రభుత్వంలో రైతుల్ని గగ్గోలు పెట్టేలాగా చేస్తుందని ఒకపక్క తుఫాను ప్రభావాలతో మరోపక్క గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సమస్యని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఐ పార్టీ మరియు రైతు సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బేతి కిషోర్, తెల్లం మునేశ్వరరావు , కురుసం రవీంద్ర , చోడెం గణేష్ ,ముద్దుల ముత్యాలమ్మ , చొ డెం రమణ , బత్తిన సింగారమ్మ, అప్పలస్వామి మరియు మంగ పాల్గొన్నారు.ం

# ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించిన ఏఓ రవికుమార్




గుడ్లూరు,
:బుధవారము అమ్మవారిపాలెం, గుడ్లూరు 1 రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రబీ వరిలో ఎరువుల యాజమాన్య పద్ధతులు గురించి ఆయన వివరించారు.యూరియా (చీ), ణూ్రా (18-46-0), చీూఖూ, పొటాష్ (మీూ్రా). అజోస్పిరిల్లం, ఫాస్ఫేట్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా వంటివి.పై పాటు ఎరువులు మొలకెత్తే దశ, కంకి దశలో నత్రజనిని విడతలుగా వేయడం.పొలం తయారీలో డిఏపి వంటి భాస్వరం ఎరువులను పొలం దున్నేటప్పుడు లేదా నాటే ముందు వేయడం.సాధారణంగా ఎకరానికి 80:40:40 కిలోల ఎన్ పికె లేదా ప్రాంతాన్ని బట్టి మారుతుంది (ఉదా: 100-150 కిలోలు ణూ్రా/హెక్టార్).మొక్కల దశల వారీగా నాటిన తర్వాత, ఎదుగుదల దశలో, కంకి దశలో వివిధ ఎరువులను వేయాలి.సమగ్ర పోషక యాజమాన్యం రసాయనాలతో పాటు జీవన ఎరువులను వాడటం.ఈ కార్యక్రమంలో అమ్మవారిపాలెం గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీను గుడ్లూరు గ్రామ వ్యవసాయ సహాయకులు సుధారాణి , గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.